# COVID-19 వ్యాక్సిన్లు – మోనోవాలెంట్ వర్సెస్ బైవాలెంట్

Vaccinate WA
CovidVaccineWA.org

COVID-19 వ్యాక్సిన్ల గురించి చెప్పేటప్పుడు "మోనోవాలెంట్" లేదా "బైవాలెంట్" అనే పదాలను మీరు వినే ఉంటారు. ఈ రెండు రకాల వ్యాక్సిన్ల మధ్య తేడాలు ఏమిటో, అర్హత ఉన్నప్పుడు కొత్త బైవాలెంట్ బూస్టర్ వేయించుకోవడం ఎందుకు ముఖ్యమో మాట్లాడుకుందాం.

## మోనోవాలెంట్ మరియు బైవాలెంట్ వ్యాక్సిన్ల మధ్య తేడాలేమిటి?

మోనోవాలెంట్ వ్యాక్సిన్ అనేది వైరస్‌కు సంబంధించిన ఒక స్ట్రెయిన్‌తో లేదా ఒక అంశంతో తయారైన వ్యాక్సిన్.

బైవాలెంట్ వ్యాక్సిన్ అనేది వైరస్‌కు సంబంధించిన రెండు స్ట్రెయిన్‌లతో లేదా అంశాలతో తయారైన వ్యాక్సిన్.

## COVID-19 వ్యాక్సిన్లలో ఏవి మోనోవాలెంట్, ఏవి బైవాలెంట్?

మొదట్లో వచ్చిన ప్రైమరీ సిరీస్‌కు చెందిన COVID-19 వ్యాక్సిన్‌లన్నీ, బూస్టర్లన్నీ మోనోవాలెంట్లు*. COVID-19 అనారోగ్యానికి కారణమయ్యే వైరస్‌కు సంబంధించిన మొదటి స్ట్రెయిన్‌తో ఈ వ్యాక్సిన్‌లన్నిటినీ రూపొందించారు.

కొత్త Pfizer మరియు Moderna COVID-19 బూస్టర్‌లు బైవాలెంట్ రకానికి చెందినవి. ఇవి COVID-19కు సంబంధించిన మొదటి స్ట్రెయిన్ మరియు కొత్త ఒమిక్రాన్ వేరియంట్ స్ట్రెయిన్లు అయిన BA.4 మరియు BA.5తో రూపొందించారు.

## బైవాలెంట్ వ్యాక్సిన్లు మోనోవాలెంట్ వ్యాక్సిన్ల కంటే సమర్థంగా పనిచేస్తాయా?

కొత్త బూస్టర్ల మీద నిర్వహించిన ప్రాథమిక క్లినికల్ ట్రయల్స్ ఫలితాల ప్రకారం,COVID-19 వల్ల వచ్చే అనారోగ్యం బారిన పడకుండా బైవాలెంట్ COVID-19 బూస్టర్లు మోనోవాలెంట్ బూస్టర్ల కన్నా ఎక్కువ రక్షణ కల్పిస్తాయి, బైవాలెంట్ బూస్టర్లు తీవ్రమైన అనారోగ్యం మరియు/లేదా మరణం నుండి, మరీముఖ్యంగా ఒమిక్రాన్ వేరియంట్ నుండి రక్షణ పొందే కాలాన్ని పొడిగిస్తాయి.

**Novavax బూస్టర్ అనేది ఒక మోనోవాలెంట్ వ్యాక్సిన్. ప్రైమరీ సిరీస్ పూర్తి చేసుకొని గతంలో COVID-19 బూస్టర్ వేయించుకోని వయోజనుల కోసం అది అందుబాటులో ఉంది - అలాగే వారు కొత్త బైవాలెంట్ mRNA బూస్టర్ వేయించుకోలేనివారై ఉండాలి లేదా భవిష్యత్తులో వేయించుకోనివారై ఉండాలి. Novavax బూస్టర్లు ఒమిక్రాన్ స్ట్రెయిన్లను లక్ష్యంగా చేసుకొని **పనిచేయవు**.*

## బైవాలెంట్ బూస్టర్‌ను ఎందుకు తప్పనిసరిగా తీసుకోవాలి?

ప్రస్తుతం అమెరికాలో అత్యంత ప్రబలంగా విస్తరిస్తున్న COVID-19 ఒమిక్రాన్ రకం నుండి రక్షణ పొందడానికి రూపొందించబడిన ఏకైక COVID-19 వ్యాక్సిన్ రకం బైవాలెంట్ బూస్టర్ మాత్రమే కాబట్టి, దీనిని తీసుకోవడం చాలా ముఖ్యం.

## నాకు ఇప్పటికే COVID-19 సోకినప్పటికీ, లేదా నేను ఇదివరకే మోనోవాలెంట్ బూస్టర్ తీసుకుని ఉన్నప్పటికీ, నేను బైవాలెంట్ బూస్టర్ వేయించుకోవాలా?

అవును, మీకు ఇదివరకే COVID-19 సోకినప్పటికీ, లేదా మీరు మోనోవాలెంట్ బూస్టర్ వేయించుకున్నప్పటికీ, మీకు అర్హత ఉన్నట్లయితే, కొత్త బైవాలెంట్ బూస్టర్ వేయించుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. అది పూర్తి ప్రభావం చూపించాలంటే, ఇటీవల COVID-19 వచ్చినవాళ్లు వారి లక్షణాలు బయటపడినప్పటి నుండి లేదా పాజిటివ్ పరీక్షా ఫలితాలు వచ్చినప్పటి నుండి 3 నెలలు ఆగి కొత్త బూస్టర్ డోస్‌తో సహా వేరే ఏదైనా COVID-19 వ్యాక్సిన్ తీసుకోవడం గురించి ఆలోచించవచ్చు.

## ఏదైనా బ్రాండ్‌కు చెందిన బైవాలెంట్ బూస్టర్‌నే నేను వేయించుకోవాలా?

6 నెలల నుండి 4 ఏళ్ల వయసు పిల్లలు ప్రైమరీ సిరీస్‌లో వేయించుకున్న బ్రాండ్‌కు చెందిన కొత్త బైవాలెంట్ డోసునే వేయించుకోవాలి.

Pfizer ప్రైమరీ సిరీస్ పూర్తి చేసుకున్న 5 ఏళ్ల వయసు పిల్లలు కొత్త Pfizer బైవాలెంట్ బూస్టర్ మాత్రమే వేయించుకోవాలి.

Moderna ప్రైమరీ సిరీస్ పూర్తి చేసుకున్న 5 ఏళ్ల వయసు పిల్లలు కొత్త Moderna లేదా Pfizer బైవాలెంట్ బూస్టర్ వేయించుకోవచ్చు.

6 ఏళ్లు ఆపైబడినవాళ్లు తమ ప్రైమరీ సిరీస్‌లో ఏ బ్రాండ్ తీసుకున్నారనే దానితో సంబంధం లేకుండా, Moderna లేదా Pfizer బైవాలెంట్ బూస్టర్ వేయించుకోవచ్చు.

Washington State Department of Health

DOH 825-082 December 2022 Telugu

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov. కు ఇమెయిల్ పంపండి